

ఎడిటర్: బక్క రవీందర్


తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

THE LARGEST TELUGU DAILY NEWS PAPER

సంపుటి:1 . సంచిక 178 బుధవారం,05-02-2025

ఢిల్లీ ఎన్నికల్లో గెలుపుపై కేజీవాల్ ధీమా..!
ఢిల్లీలో ప్రత్యేక పూజలు


Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు వెల్లువెత్తాయి. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) సర్వేకు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున ముఖ్యమంత్రి గారిని కలిసి అభినందనలు తెలియజేశారు.

## కులగణన సర్వే - నివేదిక సమర్పణ




షెడ్యూల్డు కులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను పరిశీలించిన ప్రభుత్వం వాటిల్లో మూడింటిని ఆమోదించడంతో పాటు క్రీమీ లేయర్ ప్రతిపాదనను తిరస్కరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## ప్రధానాంశాలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమై.. సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపై నిషేధం విధించినట్లు ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది. మరోవైపు.. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో 58 జనరల్, 12 ఎస్సీ రిజర్వ్ సీట్లు ఉన్నాయి. ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 1.55 కోట్లు కాగా.. ఇందులో 83.49 లక్షల మంది పురుషులు.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక 20 నుంచి 29 ఏళ్ల వయసు ఉన్న యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. ఇక 2.08 లక్షల మంది ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్నారు. వికలాంగులు 79,430 మంది ఓటర్లు ఉండగా.. 100 ఏళ్లు దాటిన ఓటర్ల సంఖ్య 830.. 85 ఏళ్ల వయసు దాటిన ఓటర్ల సంఖ్య 1.09 లక్షలుగా ఉందని ఎన్నికల అధికారులు తెలిపారు. మరోవైపు.. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1261 ఉన్నారు.

# నేడే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు..





**డైలీ రిపోర్ట్, ఢిల్లీ బ్యూరో ఫిబ్రవరి04:**

మరికొన్ని గంటల్లో న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో.. అంటే ఫిబ్రవరి 5వ తేదీ.. బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీతోపాటు కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది.మొత్తం 699 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనేది ఫిబ్రవరి 8వ తేదీ.. శనివారం తెలిపోనుంది. ఇక ఈ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి బరిలో దిగారు.

1) **న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం:**
అరవింద్ కేజ్రీవాల్ (ఆప్)
పర్వేష్ వర్మ (బీజేపీ)
సందీప్ దీక్షిత్ (కాంగ్రెస్ పార్టీ)

2) **కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం:**
సీఎం అతిషి (ఆప్)
అల్కా లంబా ( కాంగ్రెస్)
రమేష్ బిధూరీ (బీజేపీ)

3) **జంగ్‌పురా అసెంబ్లీ నియోజకవర్గం:**
మనీష్ సిసోడియా (ఆప్)
సర్దార్ తర్వీందర్ సింగ్ మర్వ(బీజేపీ)
ఫర్హాద్ సూరి (కాంగ్రెస్)

4) **మాలవ్యా నగర్ నియోజకవర్గం:**
సోమనాథ్ భారతీ (ఆప్)
సతీష్ ఉపాధ్యాయ( బీజేపీ)
జితేందర్ కుమార్ కోచర్ (కాంగ్రెస్ పార్టీ)

5) **ఛత్తార్‌పూర్ నియోజకవర్గం:**
బ్రహ్మ సింగ్ తన్వార్ (ఆప్)
ఖర్తార్ సింగ్ తన్వార్ (బీజేపీ)
రాజేందర్ సింగ్ తన్వార్ (కాంగ్రెస్)

6) **ప్రతాప్‌గంజ్ నియోజకవర్గం:**
అవధ్ ఓజా (ఆప్)
రవీందర్ సింగ్ నేగీ( బీజేపీ)
అనిల్ చౌదరి ( కాంగ్రెస్)

7) **బల్లిమరాన్ అసెంబ్లీ నియోజకవర్గం:**
ఇమ్రాన్ హుస్సేన్ (ఆప్)
హరూన్ యూసఫ్ (కాంగ్రెస్ పార్టీ)
కమల్ బగ్రీ (బీజేపీ)

8) **ఓక్లా అసెంబ్లీ నియోజకవర్గం:**
అమనతుల్లా ఖాన్ (ఆప్)
బ్రహ్మం సింగ్ (బీజేపీ)
అరిబ్ ఖాన్( కాంగ్రెస్)

9) **షాకుర్ బస్తీ అసెంబ్లీ నియోజకవర్గం:**
సత్యేందర్ జైన్ (ఆప్)
కర్నైల్ సింగ్(బీజేపీ)
సతీష్ లూథ్రా (కాంగ్రెస్ పార్టీ)

10) **రోహిణి అసెంబ్లీ నియోజకవర్గం:**
ప్రదీప్ మిట్టల్ (ఆప్)
సుమేష్ గుప్తా (కాంగ్రెస్ పార్టీ)
విజేందర్ గుప్తా (బీజేపీ )

ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరు ఓటు హక్కు వినియోగించుకోనేందుకు మొత్తం 13,766 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో భద్రత కోసం 220 కంపెనీల పారా మిలటరీ దళాలు, 19 వేల మంది హోం గార్డులు, దాదాపు 40 వేల మంది ఢిల్లీ పోలీసులను వినియోగిస్తున్నారు.